www.vijayamdaily.com
# విజయమ్
పేజీలు : 08
తెలుగు దినపత్రిక ⟵⟶ అక్షర సమరానికి నాంది
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం/ జూన్ 08 / 2023

2nd Aniversary Congratulations



## నేను రైతు బిడ్డను..

➤ వివరాలు 02లో..

# నాకు రైతు కష్టాలేరుక..!

- నాడు రైతు కష్టాలు అన్నీఇన్నీ కావు
- కేసీఆర్ ఆలోచన.. కార్యదీక్ష వల్ల రైతు క్షేమం
- సాగునీటి రంగంలో అంతులేని ప్రగతి
- వైరాలో జరిగిన సాగునీటి దినోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**వైరా/ఖమ్మంప్రతినిధి, జూన్ 07(విజయం న్యూస్):**
నేను పల్లెటూరిలోనే పుట్టాను... రైతు బిడ్డను ...చిన్నప్పటి నుంచి రైతు కష్టాలు చూశాను... ఎండాకాలం వచ్చిందంటే మేత దొరక్క.. వాటిని పోషించలేక తెగనమ్మే పరిస్థిలుండేవి...కానీ కేసీఆర్ సుపరిపాలనలో తెలంగాణా పచ్చటి పైర్లతో పల్లెలు కళకళ లాడుతున్నాయని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. వైరా లి బుధవారం ఎమ్మెల్యే రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన సాగునీటి దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాడు తెలంగాణా ఎలా ఉంది ? నేడు కేసీఆర్ పాలనలో ఎలా ఉందో ప్రత్యక్షంగా చూస్తున్నామని అన్నారు. ఒకనాడు దాదాపు 25 లక్షల మంది తెలంగాణా నుంచి బయటి రాష్ట్రాలు, దేశాలకు బతకడానికి కూలీనాలి చేసుకునేందుకు వలస వెళ్లే వారని, కానీ నేడు అందుకు భిన్నమైన పరిస్థితి ఉందన్నారు. నేడు బయటి రాష్ట్రాల నుంచే లక్షలాది మంది తెలంగాణా కు వచ్చి, పనులు చేసుకుంటూ బతుకుతన్నారని అన్నారు. దటీజ్ కేసీఆర్ అని అన్నారు. గతంలో ఇబ్బడిముబ్బడిగా బయట అప్పులు తెచ్చి, బోర్లు వేసి, నీళ్లు పడక అప్పులుతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉండేవన్నారు.



## బీసిలపై కేసీఆర్‌ది
# సవతి తల్లి ప్రేమ

- కుల వృత్తులకు రుణ సాయం భారీ మోసం
- కాంగ్రెస్ బిసి డిక్లరేషన్‌తో కేసీఆర్ ఆగమాగం
- గతంలో వచ్చిన అప్లికేషన్ల రద్దులో ఆంతర్యం ఏంటో
- కుల ధ్రువీకరణ పత్రం రావాలంటే నెల రోజులు
- ఆదాయ పత్రానికి వారం రోజులు
- ఆర్థిక సాయం దరఖాస్తుకు 13 రోజులే గడువు
- బిసిలపై ప్రేమ నా లేక ఎన్నికల స్టంటా
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ధ్వజం
- 25న ఖమ్మంలో పీపుల్స్ మార్చ్ ముగింపు సభ
- ప్రతి ఒక్కరూ సభను విజయవంతం చేయాలి

(ఖమ్మం నగరం-విజయం న్యూస్)
రాష్ట్రంలో ఉన్న బీసీలపై కేసీఆర్ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ధ్వజమెత్తారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన, అత్యంత వెనుకబడిన వర్గాల వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మోసం చేస్తోందని ఆరోపించారు.

## చేరువుల పండుగను
# సక్సెస్ చేయండి



**దశాబ్ది ఉత్సవాల్లో 363 చెరువుల వద్ద పండుగ**

**పక్కాగా కార్యాచరణ అమలు చేయాలి**

**అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, జూన్ 7(విజయం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు (గురువారం) చేపట్టే చెరువుల పండుగను అధికారులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధిక, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఇర్రిగేషన్ డిఇలతో, కలెక్టర్ కార్యక్రమ సన్నద్ధం పై సమీక్ష చేపట్టి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ది ఉత్సవాల్లో చెరువుల పండుగ 363 చోట్ల నిర్వహించనున్నందున విస్తృత పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. పక్కాగా కార్యాచరణ చేసి అమలుచేయాలని, బుధవారం రాత్రికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో, గ్రామ ప్రత్యేక అధికారులు, ఇర్రిగేషన్ అధికారులు ఆయా గ్రామాల్లో బస చేసి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. కేటాయించిన పనుల్లో పూర్తిగా నిమగ్నమై, ఇచ్చిన సూచనలు అమలు చేస్తూ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఫ్లెక్సీలు, కరపత్రాలు ఆయా గ్రామాలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని, లైటింగ్ ఏర్పాట్లు, జంగిల్ క్లియరెన్స్ చేయాలని ఆయన తెలిపారు.

➤ వివరాలు 02లో..

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**- జర్నలిస్టుల కంటి వెలుగు శిబిరంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**- అభివృద్ధి సంక్షేమం ఘనత కేసిఆర్ దే : ఎమ్మెల్సీ తాత మధు**

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు)తోనే జర్నలిస్టుల సంక్షేమం : కే రామనారాయణ**

**- పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి సుడా చైర్మన్లు కూరాకుల, బచ్చు**

(ఖమ్మం-విజయంన్యూస్)

రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సౌజన్యంతో బుధవారం ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి . మాలతి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రామనారాయణ ప్రారంభించారు. కంటి వెలుగు శిబిరాన్ని, కంటి పరీక్షలను వారు ప్రారంభించి రీడింగ్, సైట్ కంటి అద్దాలు కొన్నింటిని అప్పటికప్పుడే అందజేశారు. జర్నలిస్టు యూనియన్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధిని కేటాయించడంతోపాటు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించేందుకు కృషి



చేస్తున్నారని పేర్కొన్నారు. కంటి వెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాది మందికి ఉచితంగా కంటి అద్దాలు అందిస్తూ చూపును ప్రసాదిస్తున్నారని లింగాల కమల్ రాజు అన్నారు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. జర్నలిస్టులతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, పదేళ్లలో ఎన్నో అద్భుత విజయాలు సాధించారని పేర్కొన్నారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సారధ్యంలో త్వరలో ఖమ్మంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కళ సాకారం కానుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి అండగా ఉండాలని పేర్కొన్నారు.

### - టియుడబ్ల్యూజే(ఐజేయు)తోనే జర్నలిస్టుల సంక్షేమం : కే రామనారాయణ

టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ తోనే జర్నలిస్టుల సంక్షేమం ముడిపడి ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రామనారాయణ పేర్కొన్నారు. కంటి వెలుగు శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. మరిన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టులకు యుద్ధ ప్రాతిపదికన ఇండ్ల స్థలాలు అందించాలని డిమాండ్ చేశారు. 70 ఏళ్లుగా జర్నలిస్టుల అభివృద్ధి సంక్షేమం కోసం (ఐజేయూ) కృషి చేస్తుందని, ప్రభుత్వాలు పాలకులు మారినా, ఎవరు అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ పనిచేస్తుందని, అక్రిడేషన్ కార్డుల నుండి ఇళ్ల స్థలాల వరకు ఎన్నో సాధించిన ఘన చరిత్ర యూనియన్ కు ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల కోసం కంటి వెలుగు శిబిరాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మైస పాపారావు , చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు , పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు, యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

### - 94 మందికి కంటి పరీక్షలు :

ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన శిబిరంలో మొత్తం 94 మంది( పురుషులు 57, మహిళలు 37 ) పరీక్షలు చేసుకుని కంటి అద్దాలు పొందారు. విజయవంతంగా సాగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. మాలతి , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాంబాబు , జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు , ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ గోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , సామినేని మురారి , జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ , ఖమ్మం నగర కమిటీ కార్యదర్శి, అక్రిడేషన్ కమిటీ మెంబర్ చెరుకుపల్లి శ్రీనివాస్ , ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, ఖమ్మం నగర కమిటీ కోశాధికారి రాయల బసవేశ్వర రావు , జిల్లా నాయకులు యేగినాటి మాధవరావు, ఎండి మొయినుద్దీన్ , జనార్ధన చారి , ఏలూరి వేణుగోపాల్, సందీప్, కొమ్మినేని ప్రసాదరావు, కళ్యాణ్ చక్రవర్తి, పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర , జిల్లా, నాయకులు, పలువురు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కంటి వెలుగు శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ నిత్య, ఆప్తమెట్రిస్ట్ డాక్టర్ లోహిత, పారామెట్రిక్ ఆప్తాలమిక్ ఆఫీసర్ లు డాక్టర్ ప్రవీణ్, వీణ, వైద్య సిబ్బంది, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

### - నేడు కొనసాగనున్న కంటి వెలుగు శిబిరం :

జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం ఖమ్మం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఈనెల 8న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందని టి డబ్ల్యూ జే ఐ జేయు ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైస పాపారావు , ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ తెలిపారు. జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాల వారు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు విధిగా ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

# నేను రైతు బిడ్డను..నాకు రైతు కష్టాలేరుక..

**మొదటి పేజీ తరువాయి..**

కానీ నేడు కేసీఆర్ వల్ల ఆ దుస్థితి నుంచి బయట పడి, సంతోషంతో రైతు బంధుతో వ్యవసాయం చేసుకుంటూ పుష్కలంగా పంటలు పండించు కుంటున్నామని చెప్పారు. వలసల పాలమూరు నేడు వ్యవసాయ పనులతో, పాడి, పంటలతో, ధాన్యపు రాసులతో విలసిల్లుతుంద న్నారు.అన్నింటా తెలంగాణా నెంబర్ వన్ గా దూసుకు పోతుందన్నారు.కేసీఆర్ ఆలోచనలు, దార్శనికత, కార్యదీక్ష వల్లనే తెలంగాణా సర్వం అభివృద్ధి లో శరవేగంగా దూసుకుపోతుందన్నారు.కేసీఆర్ సీఎం కాగానే కాకతీయుల కాలం నాటి 46 వేల చెరువులను మిషన్ కాకతీయ కింద పునరిద్ధరుద్ధరించడం ఒక చరిత్ర అన్నారు. గోదావరి నీటిని అర కిలో మీటరు పైకెత్తి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, లిప్టు ల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్న ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా సుమారు 1200 చెక్ డ్యాములను నిర్మించుకుని, రైతులందరికీ సాగునీటిని సరఫరా చేసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో 9 ఏండ్ల లో 71 ప్రాజెక్టులను రూ.1.70 లక్షల కోట్ల ఖర్చుతో సాగుకు అనుకూలంగా చేసుకున్నామని చెప్పారు. కేసీఆర్ నిర్దేశకత్వంలో 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం 9 ఏండ్లలోనే చేసుకోవడం చరిత్ర అన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని, కనీవినీ ఎరుగని అభివృద్ధిని చేసుకున్నామని నామ అన్నారు.



### పార్టీలకతీతంగా ఆలోచన చేయాలి

తెలంగాణాను అన్ని విధాలా అభివృద్ధి చేసి, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంచిన కేసీఆర్ కు పార్టీలకతీతంగా అండగా నిలిచి, మూడోసారి సీఎంగా చేసుకోవాలని నామ అన్నారు. ఇంతటి అభివృద్ధికి కారణమైన కేసీఆర్ కు అండగా నిలిచి, ఆశీర్వదించాలన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, శ్రీయుతులు బీడీకే రత్నం , శంకర్ నాయక్, వేల్పుల పావని, మాలోతు శకుంతల, లావుడియా సోనీ, నంబూరి కనకదుర్గ, ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున రావు, బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, పసుపులేటి మోహన్ రావు, ఎస్కే లాల్ అహ్మద్ , శెట్టిపల్లి వెంకటేశ్వరావు, ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, చిరంజీవి, పొన్నెకంటి సతీష్, ఉమా శంకర్, చెరుకుమల్లి రవి, ధర్మారావు, హేమంత్ కుమార్, రెహమాన్, డి. రామారావు, వనమా విశ్వేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, మచ్చా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పండుగను సక్సెస్ చేయండి

**మొదటి పేజీ తరువాయి..**

విజిల్స్, టార్చ్ లైట్లు అందుబాటులో ఉంచాలని, సరిపడా వెలుతురు ఉండేలా లైటింగ్ చేపట్టి, ప్రత్యామ్నాయ జనరేటర్ సదుపాయం అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలని, చెరువు వద్ద పండగ వాతావరణం రావాలని ఆయన అన్నారు. టాం టాం ద్వారా విస్తృత ప్రచారం కల్పించి, పెద్ద సంఖ్యలో రైతులు, మత్స్యకారులు హాజరయ్యేలా చూడాలని, మత్స్యకారులు వలలు, పనిముట్లతో ఊరేగింపుగా చెరువు వద్దకు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రతి చెరువుపై నాడు నేడు, ఎంత ఆయకట్టు, ఎన్ని చేపలు, ఎంత ఆదాయం తదితర వివరాలతో ఫ్లెక్సీలు ప్రదర్శించాలని అన్నారు. భద్రత దృష్ట్యా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఇరిగేషన్ సిఇ శంకర్ నాయక్, జెడ్పి సిఐఓ అప్పారావు, సర్వే అండ్ ల్యాండ్ ఏడి శ్రీనివాసులు, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ స్వామి, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మృగశిర కార్తె ప్రారంభం..



**చేప పులుసుతినాలనేది అందరి సెంటిమెంట్**

**చేపలకు మస్తు గిరాఖీ**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఈ కార్తె రోజు ప్రతి ఇంట్లో చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది. దీని వెనుక ఆరోగ్య రహస్యం దాగివుంది. రోళ్లు పగిలే ఎండలను మోసుకొచ్చిన రోహిణికార్తె ముగిసి.. చల్లబరిచే మృగశిర మొదలవుతుంది. మృగశిర కార్తె అంటే.. ఆశ్విని మొదలుకుని రేవతి వరకూ మనకున్న 27 నక్షత్రాల్లో సూర్యుడి ప్రవేశం ఆధారంగా కార్తె నిర్ణయం జరుగుతుంది. భారతీయ జ్యోతిష్య సాంప్రదాయం ప్రకారం.. ఒక్కో కార్తెలో ఒక్కో విధంగా ప్రకృతిలో మార్పులు జరుగుతుంటాయి. ఈ క్రమంలో సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించి నాటినుంచి నైరుతి రుతుపనాలు వస్తాయి. వాతావరణం ఒక్కసారి చల్లబడటం , ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకునే నేపథ్యంలో అనేక రకాల చెడు సూక్ష్మీక్రిములు వంటివి పునురుత్పత్తి అవుతాయి. మానవునిలో రోగ నిరోధకశక్తి తగ్గి జ్వరం , దగ్గు , శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయి. మృగశిర కార్తెలో చేపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ఇది శాస్త్రీయంగా నిరూపించబడింది. చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు , ఆస్తమా , మధుమోహ వ్యాధి ఉన్నవారు , గర్భిణులు ఈ సమయంలో చేపలు తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఈ నేపథ్యంలో మనిషి శరీరంలో మార్పులు జరిగి వ్యాధుల బారిన పడే ప్రమాదముంది. గుండెజబ్బులు , ఆస్తమా తదితర అనారోగ్యసమస్యలు ఉత్పన్నమవుతాయి. వీటన్నింటికి అడ్డుకట్ట వేయాలంటే చేపలు తినాల్సిందే.

## చేపలలో పోషకాలు:

చేపలలో ఎన్నో పోషకాలున్నాయంటున్నారు వైద్య నిపుణులు. చేపలలో అనేకమైన మాంసకృతులతో పాటు శరీరానికి మేలు చేసే గుణాలు ఎన్నో ఉన్నాయి. కాల్షియం , పాస్పరస్ , ఐరన్ , మెగ్నీషియం , కాపర్ , జింక్ వంటి ఖనిజ పోషకాలు ఎన్నో లభిస్తాయి.

- చేపలు కొవ్వులు చాలా సులభంగాజీర్ణమై శక్తిని అందిస్తాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఎవరైనా తినవచ్చు.
- చేపల్లో ఉన్న కొవ్వు మన శరీరంలో రక్త పీడనంపై మంచి ప్రభావం చూపుతాయి.
- ఓమేగా 3 కొవ్వు ఆమ్లాలలో డీహెచ్ఏ , ఈపీఏ వంటివి కంటి చూపునకు ఎంతో మేలు చేస్తాయి. అలాగే జ్ఞాపకశక్తిని కూడా పెంచుతాయి.
- చేపల్లో బీ12 విటమిన్ , రైబోప్లవిన్ , నియాసిన్ , బయెటిక్ , థయామిన్ తదితర విటమిన్లు లభిస్తాయి.
- సముద్ర చేపల కాలేయంలో విటమిన్ ఏ , డీ , ఈ , వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి.
- చేపలు గుండెకు సంబంధిత వ్యాధులకు , ఆస్తమా , షుగర్ వ్యాధి గ్రస్తులకు మంచి ఆహారంగా పని చేస్తుంది. ముఖ్యంగా గర్భిణులు , పిల్లల తల్లులకు ఎంతో మేలు. పిల్లల్లో జ్ఞాపకశక్తి , నాడీ వ్యవస్థ అభివృద్ధి చేస్తాయి చేపలు
- మన రాష్ట్ర చేపల్లో కొర్రమీనులో లభించే ఆరాఖిడోనిక్ ఆమ్లం ఉంటుంది. ఇది గాయాలైనప్పుడు రక్తం తొందరగా గడ్డకట్టించే స్వభావం ఉంటుంది
- దేశీయ మార్పు చేపల్లో ఐరన్ , కాపర్ వంటి ఖనిజ పోషకాలు ఎన్నో లభిస్తాయి. మృగశిర కార్తె రోజు చేపలను ఏ రూపంలో తిన్నా మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది.
- మృగశిర కార్తెలో చేపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ఇది శాస్త్రీయంగా నిరూపించబడింది.
- చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు , ఆస్తమా , మధుమోహ వ్యాధి ఉన్న వారు , గర్భిణులు ఈ సమయంలో చేపలు తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది.



అసలు మృగశిర కార్తెకు ఉన్న సంబంధం ఏమిటి..?

వ్యాధుల నియంత్రణకు చేపలు మృగశిర కార్తె రోజు చేపలు ఎందుకు తింటారో తెలుసా..? రోకండ్లను సైతం పగులగొట్టే ఎండలు తగ్గిపోతాయి. వర్షాలు మొదలవుతాయి. 15 రోజుల పాటు ఈ కార్తె ఉంటుంది. మృగశిర కార్తె చేపలు తినడాన్ని మన పూర్వీకుల నుంచి ఆనాదిగా వస్తోంది. ఎండకాలం తర్వాత వాతావరణం చల్లబడటంతో మన శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఈ క్రమంలో వేడి ఉండేందుకు చేపలను తింటారు. దీని వల్ల గుండె జబ్బులు , ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది. ఇదేకాక ఈ సీజన్‌లో చాలా మందికి జీర్ణశక్తితోపాటు రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంటుంది. జ్వరం, దగ్గు బారిన పడతారు. ఇలాంటి వాటి నుండి గట్టెక్కాలంటే చేపలు తినాల్సిందే. పూర్వీకులు శాఖాపరమైన ఇంగువను బెల్లంలో కలుపుకొని ఉండలు.. ఉండలుగా చేసుకుని తినేవారు. మాంసాహారులైతే చేపలను ఇంగువలో, చింత చిగురులో పెట్టుకుని తినేవారు. ఈ రోజు ఏ ఇంటా చూసినా చేపల పులుసే. చేపల కూర వంటకాలే కనిపిస్తుంటాయి. పులుసో, ఫ్రై చేసుకుని ఖచ్చితంగా తింటుంటారు. పంచాగ ప్రకారం ఆరుద్ర నక్షత్రంలో సూర్యుడు ప్రవేశించే సమయంలోని తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు, శకునాలు తదితర అంశాల ఆధారంగా చేసుకుని ఆ సంవత్సరం యొక్క వర్షాన్ని నిర్ణయించడం జరుగుతుంది. ఈ విధంగా వ్యవసాయదారులకు నిత్యజీవనోపయోగిగా, వ్యవసాయం పనులకు మార్గదర్శకంగా ఈ కార్తెలు ఉపయోగపడుతున్నాయి.



### పురాణగాధ ప్రకారం

మృగశిరస్సు కలిగిన మృగవ్యాధుడు అను వృతాసురుడు వరప్రభావంచే పశు వులను , పంటలను హరించి వేయడం ప్రకృతి భీభత్సాలాను సృష్టించడం , వర్షాలకు అడ్డుపడటం జరుగుతూ ఉండేడిది. ఇతను చనిపోకుండా అనేక వరాలు కలిగి ఉండటం చేత ఇంద్రుడు సముద్ర హలల నుండి వచ్చే నురుగును ఆయుధంగా చేసి చంపేస్తాడు.

### ప్రకృతి మార్పు ప్రభావం

ఈ కథ ఆధారంగా ఖగోళంలో ఇంద్ర నక్షత్రమైన జ్యేష్టాకు మృగశిరకు 180 డిగ్రీల దూరంలో ఉండటం వలన తూర్పు ఆకాశంలో ఇంద్ర నక్షత్రం ఉదయించగానే వృతాసుర నక్షత్రం అస్తమిస్తుంటుంది. ఇక్కడ నురుగు అనేది ఋతుపవనాలకు , వర్షాలకు సూచన. ఇంద్ర నక్షత్రమైన జ్యేష్ట ఉదయించినపుడు సూర్యుడు మృగశిరలోకి ప్రవేశించడం వలన మృగశిరకార్తె ప్రవేశిస్తుంది. వర్షాలు పడకుండా అడ్డుపడ్డ మృగాసురుని చంపిన ఇంద్రున్ని వర్షప్రదాతగా , వర్షదేవుడుగా పిలుస్తారు. ఇది కథ.

---

## ఆంధ్రా టు తెలంగాణ ? వయా నాయికన్ గూడెం

# దర్జాగా ఇసుక అక్రమ రవాణా

**లారీల్లో తరలిపోతున్న సహజ సంపద**

**రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..**

**హెవీ లోడుతో వెళ్తున్న లారీలు పాడైపోతున్న రోడ్లు**

**(ఖమ్మం-విజయం న్యూస్)**

తమ అవసరాల కోసం ఓ వ్యక్తి ఇసుక తెచ్చుకోవాలి అంటే ఎన్నో నిబంధనలు.. ఏమాత్రం అధిగమించినా కేసులు.. కానీ ఆంధ్రా ఇసుక తెలంగాణ వైపు లారీల ద్వారా అక్రమరవాణా అవుతున్నా పట్టించుకున్న నాధుడే లేడు. ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని పోలంపల్లి, లింగాల వత్సవాయి సమీపంలోని మున్నేరు నుంచి ప్రతి రోజు వందల సంఖ్యలో ఇసుక లారీలు తెలంగాణలోకి ప్రవేశిస్తున్నాయి. తెలంగాణా సరిహద్దు గ్రామాలు అప్పలనర్సింహాపురం, వల్లబి, చెరువుమాదారం మీదుగా నేలకొండపల్లి చేరుకొని అటు నుంచి కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద జాతీయ రహదారి ఎక్కుతున్నాయి. అక్కడి నుంచి హైదరాబాద్ తరలిస్తున్నారు. లారీలకు ముందు ఫైలట్ గా రెండు, మూడు కార్లలో ఇసుక మాఫియా పర్యవేక్షిస్తుంటాయి. ఎవరైనా ఇసుక లారీలను ఆపేందుకు ప్రయత్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఎలాంటి అనుమతులు లేకుండా ఓవర్ లోడ్ తో ప్రతి రోజూ అర్ధ రాత్రి నుంచి తెల్లవారుజామున 4 గంటల దాకా గ్రామాల మీదుగా లారీలు వెళ్తున్నాయి. 25 టన్నుల నుంచి 35 టన్నుల కెపాసిటీతో ఉన్న లారీల్లో 50 నుంచి 51 టన్నులు రోడ్లు మీద తిరగడంతో రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. ఎవరైనా ఎదిరించి లారీలను ఆపే ప్రయత్నం చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఉన్నతాధికారుల అండదండలు మాకు ఉన్నాయని ఏం చేసుకుంటారో చేసుకోండంటూ బెదిరిస్తున్న ట్లు తెలుస్తోంది. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఉన్నతాధికారులకు రెగ్యులర్ గా మామూళ్లు అందడం కారణంగానే ఆఫీసర్లు లైట్ గా తీసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా లో జగ్గయ్యపేట కు చెందిన ప్రముఖ వ్యక్తులు సూత్రధారులుగా సమాచారం. వీరు ఆంధ్రా, తెలంగాణ ఉన్నతాధికారులకు పెద్ద మొత్తంలో డబ్బులు ముట్టజెప్పుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని పలువురు కోరుకుంటున్నారు.







## శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ జూన్07 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం కుర్ణవల్లి గ్రామంలో శ్రీ హరిహర క్షేత్రంలో (అయ్యప్ప స్వామి )దేవాలయం లో నూతనంగా పెట్టిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విచ్చేసి, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, ఆలయ చైర్మన్ అన్నెం. కోటిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,కుర్నవల్లి సర్పంచ్ అయిలురి లక్ష్మి, వైస్ ఎంపీపీ శీలం శివపార్వతి,ఎంపీటీసీ అన్నెం కళావతి,పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,బి. ఆర్.తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

**ఏన్కూరు జూన్ 7 (విజయం న్యూస్)**

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని టిపిసిసి సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి మా లోతు రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం ఏన్కూరు కమ్మవారి కళ్యాణ మండపంలో లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మిషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ టికెట్టు ఎవరికి వచ్చిన అందరు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. ఈనెల 25న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ఏన్కూరు మండలం నుండి పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి, ఖమ్మం మాజీ కార్పొరేటర్ తిలక్, జిల్లా కిషన్ కేత్ అధ్యక్షులు ముక్క శేఖర్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల హరినాథ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, నాయకులు పాశం శ్రీనివాసరావు, లచ్చి రామ్ నాయక్, ప్రభావతి రెడ్డి, సాయి రోహిత్, గుర్రం రవి, చిన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ షూటింగ్ ఛాంపియన్ మేఘనకు శుభాకాంక్షలు:ఎంపీ రవిచంద్ర

**(ఖమ్మం-విజయంన్యూస్)**



ఆమె మరిన్ని విజయాలు సాధించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించిన ఎంపీ రవిచంద్ర వరల్డ్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో బంగారు పతకం సాధించిన సాధుల మేఘనకు,ఆమె తల్లీదండ్రులు శ్రీలత,సారంగపాణి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జర్మనీలో జరిగిన ఈ పోటీలలో ఆమె విశేష ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని గెల్చుకుని భారతదేశ పేరు ప్రఖ్యాతలను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పడం హర్షనీయమన్నారు.మేఘన తెలంగాణ ముద్దుబిడ్డ కావడం మనందరికి గర్వకారణం అన్నారు.భవిష్యత్తులో మేఘన మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షిస్తూ తన ఆశీస్సులు అందజేశారు.

# మండలంలో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పర్యటన

**తల్లాడ జూన్07 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ బుధవారం తల్లాడ మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించారు.తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామం సుమరు 400 మంది ఉపాధి హామీ కూలీలను కలుసుకొని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. గ్రామంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను దయానంద్‌కి వివరించగ, ప్రజాసమస్యలపై స్పందిస్తూ సత్తుపల్లి ఎమ్మెల్యేకి పలు సమస్యలపై పరిష్కరించాలని అని కోరారు.సత్తుపల్లి నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు డబల్ బెదురూమ్ ఇల్లు అందలేదు అని, దళిత నియోజకవర్గంలో దళిత బందు అందటం లేదు అని, నేటికీ మండలాల్లో అంబేద్కర్ భవనలు క్రిస్టియన్ భవనలు లేవు అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఎన్నో గ్రామాల్లో నీటి సమస్యలు అలానే వున్నాయి అని రానున్న రోజుల్లో అయినా సత్తుపల్లి నియోజకవర్గం లో సమస్యలు పూర్తి చెయ్యాలి అని కోరూతు ప్రజా సమస్యలపై ప్రశ్నించారు.అనంతరం ఉపాధి హామీ కూలీలకు బిస్కెట్లు మజ్జిగ పాకెట్స్ అందించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చెయ్యాలని కోరారు. తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామం కుర్నవెల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం గ్రామ నాయకులు, ఆలయ కమిటీ వారు దయానంద్‌ని సన్మానించారు. తల్లాడ మండలం - రంగం బంజర్ గ్రామం - రంగం బంజర్ గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి 30 అడుగుల 21/2 అడుగుల శిలా విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమలు నిర్వహించారు.అనంతరం గ్రామ నాయకులు, ఆలయ కమిటీ వారు దయానంద్ ని



సన్మానించారు. భక్తులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.తల్లాడ మండల కలకోడిమి గ్రామంలో తాళ్లూరి సత్యనారాయణ (లేటు ),లక్ష్మి కుమారుడు వరుడు కిరణ్ కుమార్, వధువు మానస వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.తల్లాడ మండలం తెలగవరం గ్రామం లో తూము నాగా బ్రమ్మం,తులసి కుమారుడు వరుడు నాగా స్వరూప, వధువు భార్గవి గవివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చెరువులో బాడిబాట...

**- విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు**



**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ ఏడాది అత్యధిక విద్యార్థులను చేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు టీంలుగా ఏర్పడి మండలం మొత్తం కలియతిరుగుతున్నారు. ఉదయాన్నే గ్రామాల్లోకి వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధి పనులకు వెళు ్తండటంతో కలవడం లేదు. దీంతో బుధవారం దుబ్బతండా శివారులో చెరువు వద్ద ఉపాధి పనుల చేస్తుండగా అక్కడే బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి ప్రభుత్వం కల్పించే వసతులను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మాధ్యమం, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన, మధ్యాహ్నభోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ, తదితర సౌకర్యాలు ఉంటాయన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. 'మన ఊరు-మన బడి' పథకం ద్వార మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది నుంచి డిజిటల్ విద్యా బోధన ఉంటుందని అన్నారు. ప్రభుత్వ కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరుగురిని చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్ పాల్గొన్నారు.

## బీసీ కుల, చేతి వృత్తిదారులకు రూ.లక్ష రుణం మంజూరు

**ఈనెల 20లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలి**

**కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, జూన్ 7(విజయం న్యూస్):**

ఈ నెల 20 లోపు బీసి కుల, చేతి వృత్తుల వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులను ఆన్ లైన్ లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిందని, బిసి కులవృత్తులు, చేతివృత్తులు చేసుకునే ప్రజలు ఆన్ లైన్ లో నందు జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.



ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుదారుల అర్హత వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్యలో ఉండాలని, వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక లబ్ది పొందిన వారు ఈ ఆర్థిక సహాయానికి అనర్హులని ఆయన తెలిపారు. బీసి కులవృత్తులు, చేతి వృత్తుల ఆర్థిక సహాయం కోసం అర్హత కల్గిన లబ్దిదారులు ఆన్ లైన్ నందు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు పాస్ బుక్ జత చేస్తూ జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బీసీ కుల, చేతి వృత్తులకు రుణా సంబురం చేద్దాం

**ఈనెల 9న సంక్షేమ సంబురాల్లో ప్రారంభిద్దాం**
**వీడియోకాన్ఫరెన్స్ లో మంత్రి గంగుల కమలాకర్**

**ఖమ్మం, జూన్ 7(విజయంన్యూస్):**

బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా లాంఛనంగా ప్రారంభించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి నుండి వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు వీడియో సమావేశంలో పాల్గొనగా, హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బి.సి. సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో సమావేశం నిర్వహించి బి.సి. కుల, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీసి సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం బీసి కులవృత్తులు, చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం క్రింద లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించటానికి జూన్ 9న సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభిస్తారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లబ్దిదారులకు సహాయం అందించాలని అన్నారు. బీసీ కుల, చేతి వృత్తుల వారు ఆన్ లైన్ లో సాయంత్రం వరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జూన్ 9న లాంచనంగా ప్రారంభిస్తున్నామని, జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించిన తరువాత విచారణ చేపట్టి, ప్రతి నెలా దశల వారిగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. బీసి కుల, చేతివృత్తుల వారికి అందించే ఆర్థిక సహాయం కోసం కుల, ఆదాయం ధృవీకరణ పత్రం మొదలగు పత్రాలతో జూన్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 20 వరకు ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల జాబితా ఇంచార్జీ మంత్రి ఆమోదం పొందిన తరువాత వెబ్ సైట్ లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఆ జాబితా వరుస క్రమం ప్రకారం ప్రతి నెలా 15 తారీఖు లోపు పారదర్శకంగా ఆర్థిక సహాయం అందుతుందని, స్థానిక ఎమ్మెల్యే ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ 9న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతి



నియోజకవర్గ కేంద్రంలో యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సూచించారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, బీసీ కుల వృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందిస్తుందని, దీనిని సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం యూనిట్ గ్రౌండ్ చేసి సదరు ఫోటోలు ఆన్ లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జూన్ 9న లాంచనంగా బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ప్రతి నెలా 15వ తారీఖు నాడు దశల వారీగా లబ్దిదారులకు సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 14న నిర్వహించే వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గానికి అదనంగా లక్ష రూపాయల నిధులు వైద్య శాఖ నుంచి విడుదల చేస్తున్నామని, పండుగ వాతావరణంలో వైభవోపేతంగా వైద్య శాఖ దినోత్సవం నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్యశాఖలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు అవార్డులు అందించాలని అన్నారు. వైద్య శాఖలో పనిచేసే మహిళ ఉద్యోగులకు చీరలు పంపిణీ చేయాలని, ఏఎన్ఎం లకు బీపి యంత్రాలు అందించాలని అన్నారు. 24 జిల్లాలలో కెసిఆర్ న్యూట్రిషన్ పథకాలు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని, వైద్య విద్యార్థులను వేడుకలకు ఆహ్వానించాలని, ఆరోగ్యశ్రీ సేవలు, డయాలసిస్, కంటి వెలుగు, కేసిఆర్ కిట్ లబ్దిదారులు పాల్గొనేలా చూడాలని అన్నారు. సమీక్షలో సిఎస్ మాట్లాడుతూ, బి.సి. చేతి, కుల వృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించుటకు గాను ఆన్లైన్ లో జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. పారదర్శకంగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసి కులవృత్తులు ఆర్థిక సహాయం, అవకాశం ఉన్న చోట కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టాలని సూచించారు. సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ దినోత్సవంన కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి చెక్కుల పంపిణీ, ఇంటి స్థలాలు, గొర్రెల యూనిట్ల పంపిణీ కార్యక్రమాలు పటిష్ట కార్యాచరణ చేపట్టి విజయవంతం చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధికా గుప్తా, మయాంక్ సింగ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కృష్ణా నాయక్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసిలపై కేసీఆర్‌ది సవతి తల్లి ప్రేమ

**మొదటి పేజీ తరువాయి..**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పరిష్కారం చూపకుండా వాటిని రద్దుచేసి కుల వృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అంటూ కొత్త మోసానికి బిఆర్ఎస్ ప్రభుత్వం తెరలేపిందని విమర్శించారు. గతంలో పెట్టుకున్న దరఖాస్తులను రద్దు చేసిన ప్రభుత్వం గతంలో 50,000 ఆర్థిక సాయం పొందిన వారిని అనర్హులుగా ప్రకటించడం విడ్డూరం అని అన్నారు. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే ప్రతి ఒక్క బిసి కుటుంబానికి రుణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుండడంతో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ తో పాటు త్వరలో ప్రవేశ పెట్టబోతున్న బీసీ డిక్లరేషన్తో కెసిఆర్ ఆగమాగం అవుతున్నాడని ఎద్దేవా చేశారు. ఆగమేఘాల మీద మంగళవారం రోజున బీసీ సంక్షేమానికి కెసిఆర్ మంగళం పాడారని ఆరోపించారు. మంగళవారం రోజున ఇచ్చిన జీవో చూస్తే అసలు ఈ పథకం అమలు అవుద్దా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.కుల ధ్రువీకరణ పత్రం పొందాలంటే రెవెన్యూ కార్యాలయంలో 30 రోజుల సమయం పడుతుందని, ఆదాయ ధ్రువీకరణ పత్రం పొందాలంటే వారం రోజులు సమయం పడుతుందని అన్నారు. కానీ రుణ సాయం కోసం ధరఖాస్తు చేయడానికి ఇంకా 13 రోజులే గడువు ఇవ్వడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బీసీలపై కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరు పాలకు దూడను ఇప్పి గేదేను తన్నమనడంలా ఉందని ఆరోపించారు.కేసీఆర్ కు బిసిలపై చిత్త శుద్ధి ఉంటే పారదర్శకంగా అందరికీ రుణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ఈ నెల 25న ఖమ్మంలో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని ఈ సభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అతిరథ మహారథులు, ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పట్టణ, నగర నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్య వాదులు, మానవతా వాదులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్లు సైదులు నాయక్, వెంకటేశ్వర్లు, బాణాల లక్ష్మణ్, బాలాజీ నాయక్, కొప్పెర ఉపేందర్ లు మాట్లాడుతూ..పీపుల్స్ మార్చ్ ముగింపు సభ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో 2వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకావత్ సైదులు,5 వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన భారతీ చంద్రం, 29 వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర సరిత ఉపేందర్, నగర బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, రఘునాథ పాలెం మండల అధ్యక్షులు భుక్య బాలాజీ, మైనారిటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బి హెచ్ రబ్బానీ, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ముజాహిదీన్ హుస్సేన్, కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొంటేముక్కుల నాగేశ్వరరావు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, ఏసబాయిన శ్రీశైలం, తది తరులు పాల్గొన్నారు.




# భవిష్యత్తో ఖమ్మం గడ్డపై అంతర్జాతీయ మహిళా టి 20 క్రికెట్ పోటీలు..

- భారత కీర్తి పతాకాన్ని ఉద్యమగుమ్మం క్రీడాఖమ్మంగడ్డపై ఎగురవేయడమే నాధ్యేయం..
- యువమ్ అద్వర్యంలో ముగిసిన క్రికెట్ పోటీలు..
- విన్నర్ గా మహారాష్ట్ర, రన్నర్గా ఉత్తరాఖండ్..
- ఉష్ణోగ్రతల సమయవిరామాల్లో దే అండ్ నైట్ ఫ్లడ్ లైట్ల వెలుతురులో ఆద్యంతం కొనసాగి...ముగిసిన క్రికెట్ టోర్నమెంట్స్...
- వ్యయప్రయాసలు కాదు అంతర్జాతీయ పోటీల నిర్వహణనాలక్ష్యం.బీడాక్టర్ కూరపాటి ప్రదీప్..

(ఖమ్మం -విజయం న్యూస్)

ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో గత వారం రోజులుగా అంతర్జాతీయ స్థాయిని తలపించే విధంగా జాతీయస్థాయి మహిళ టి20 క్రికెట్ టోర్నమెంట్స్ కన్నుల పండుగగా సాగింది... ఓవైపు 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ.. భానుడి ఉగ్రరూపం కనిష్టస్థాయికి వచ్చినఅనంతరం సాయంత్రం పూట ఫ్లడ్ లైట్ల వెలుతురులో దే అండ్ నైట్ క్రికెట్ మ్యాచ్లను నిర్వాహకులు యువమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ పర్యవేక్షణలో టి20 మహిళా క్రికెట్ పోటీలు ఆహ్లాదభరిత వాతావరణంలో మంగళవారం క్రికెట్ పోటీలు ముగిశాయి.. ప్రథమ స్థానంలో మహారాష్ట్ర జట్టు విజయం సాధించగా ద్వితీయ స్థానంలో ఉత్తరఖా%శ%డ్ జట్టు నిలిచింది.. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి మహిళా టి20 క్రికెట్ పోటీల నిర్వహణే తన లక్ష్యమన్నారు.. కోవిడ్ కు ముందు కోవిడ్ తర్వాత కూడా బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ దేశాలకు చెందిన మహిళ క్రీడాకారులు గతంలో ఖమ్మం గడ్డపైన ఆడిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు..రాబోవురోజుల్లో అంతర్జాతీయ స్థాయి మహిళా టి 20 క్రికెట్ పోటీలను నిర్వహించి భారత కీర్తి పతాకాన్ని తెలంగాణలోని ఖమ్మం జిల్లా గడ్డపై ఎగరవేయాలనేదే తన అభిలాషా అని పేర్కొన్నారు.. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన పరంధామరెడ్డి, కార్ ఇన్ షోరూమ్ అధినేత మహమ్మద్ అజీమ్, కోచ్ మతీన్, సహాయకులు సాంబమూర్తిలకు డాక్టర్ కూరపాటి కృతజ్ఞతలు తెలిపారు